జనం గొంతుకగా నిలవండి

- మీకు అండగా మేముంటాం :డిజిటల్ మీడియా జర్నలిస్టులతో నాయకులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సామాన్య ప్రజల గొంతుకగా డిజిటల్ మీడియా నిలవాలని పలువురు నాయకులు ఆకాంక్షించారు. ఆదివారం హైదరాబాద్‌లోని బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో డిజిటల్ మీడియా జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె.రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన ప్రజా ప్రభుత్వం - ప్రజాస్వామ్యం - డిజిటల్ మీడియా పాత్ర, హక్కుల సాధనకై ఏం చేద్దాం? అనే అంశంపై రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కేంద్ర సమాచార కమిషన్ మాజీ చైర్మెన్ మాడభూషి శ్రీధర్, సీనియర్ పాత్రికేయులు పాశం యాదగిరి, ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్‌లతో పాటు ఆమ్ ఆద్మీ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు హేమ జిల్లోజు, సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు హన్మేష్, ఐఫ్టీయూ నాయకురాలు సునీత తదితరులు పాల్గొని మాట్లాడారు. నోరు లేని అణగారిన వర్గాల సమస్యలను వెలుగులోకి తెస్తున్న డిజిటల్ మీడియా జర్నలిస్టులకు అండగా ఉంటామని భరోసానిచ్చారు.

పాశం యాదగిరి మాట్లాడుతూ లగచర్లలో రైతుల ఆందోళన, నిర్మల్ ఇథనాల్ ఫ్యాక్టరీపై ప్రజల వ్యతిరేకత తదితర ఘటనలను డిజిటల్ మీడియానే మొదట వెలుగులోకి తెచ్చిందని కొనియాడారు. దేశం నాశనమైపోతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ఒక డైరెక్షన్, శిక్షణతో డిజిటల్ మీడియా ప్రభావవంతమైన వార్తలతో, పామరుల భాషతో సామాన్యుల చుట్టూ తిరగాలని ఆకాంక్షించారు. అందరం కలిసి సహకార ఉద్యమంలా ముందుకెళ్దామని సూచించారు.

మాడభూషి శ్రీధర్ మాట్లాడుతూ డిజిటల్ మీడియా ప్రాధాన్యత కలిగిన మీడియా అని తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రధాన మీడియా సహకరించకున్నా డిజిటల్ మీడియానే జనం గొంతుకు వేదికగా మొదట నిలిచిందని ఉదహరించారు. సోషల్ మీడియా అంటే సివిల్ మీడియా (పౌరశక్తి) అని అభివర్ణించారు. డిజిటల్ మీడియా కట్టడికి ప్రభుత్వాలు చట్టాలను దుర్వినియోగం చేయకుండా అప్రమత్తంగా ఉండి ఎదుర్కోవాలని సూచించారు.

గాలి వినోద్ కుమార్ మాట్లాడుతూ మీడియాలో పెట్టుబడి పెట్టిన ఒక సామాజిక వర్గం దాని ప్రయోజనాలను పొందిందని తెలిపారు. ఢిల్లీ ముఖ్యమంత్రిగా కేజ్రీవాల్ కావడానికి సోషల్ మీడియా సహకారమే కారణమని చెప్పారు. సమాచార హక్కు చట్టం కార్యకర్తలతో కలిసి పని చేయాలని సూచించారు. ధరణి పేరుతో రూ.లక్షల కోట్ల అవినీతి జరిగిందనీ, జీహెచ్ఎంసీ పరిధిలో 25 వేల ఎకరాల దళితులు, పేదల భూములను తీసుకున్నారని ఆరోపించారు. హైదరాబాద్ హవాలా పేరుతో రూ.లక్షల కోట్ల అవినీతి జరుగుతుందన్నారు. ఇలాంటి వాటిని వెలుగులోకి తేవాలని సూచించారు. అదే సమయంలో పాలకవర్గాల నుంచి వచ్చే వ్యతిరేకత, ఒత్తిడిని తట్టుకునేలా డిజిటల్ మీడియాకు చట్టపరంగా అండగా నిలిచే సైన్యం అవసరమని తెలిపారు.

డిజిటల్ మీడియా జర్నలిస్ట్ యూనియన్ (డీఎంజేయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొడ్డు అశోక్ మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడీ అధికారంలోకి వచ్చాక దేశంలో 30 మంది డిజిటల్ జర్నలిస్టులు హత్యకు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. డిజిటల్ మీడియాకు చట్టబద్ధత కల్పించాలనీ, ఈ మీడియా నుంచి రిపోర్టింగ్ చేస్తున్న వారిని జర్నలిస్టులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వివిధ డిజిటల్ మీడియాల నుంచి ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆంక్షలు లేని రైతు భరోసా ఇస్తామనడం హర్షణీయం

- సర్కారుకు ధన్యవాదాలు : టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతు భరోసా ఎకరానికి రూ.12 వేలు ఇస్తామంటూ రాష్ట్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయం ఎంతో సంతోషకరమనీ, హర్షణీయమనీ టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ పేర్కొన్నారు. రైతులకు ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకునేందుకు ఎకరాకు రూ.10 వేల నుంచి రూ. 12 వేలకు పెంచడం పట్ల సీఎం ఎనుముల రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతోపాటు మంత్రులకు ఒక ప్రకటనలో ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఆర్థిక నిర్బంధం, తీవ్రమైన ఆర్థిక సమస్యలు ఉన్నప్పటికి అన్నదాతకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలబడటం కాంగ్రెస్ సర్కారు నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు. రాష్ట్రంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం విచ్చలవిడిగా అప్పులు చేసి, ఆర్థిక విధ్వంసం చేసిందని గుర్తు చేశారు. అనాలోచిత నిర్ణయాలు, ఆర్థిక క్రమశిక్షణ లేకపోవడం, అడ్డగోలు వ్యవహారాలు, కమీషన్లకు కక్కుర్తి పడి అడ్డమైన పనులు చేయడంతో రాష్ట్రం ఆర్థికంగా దివాళాతీసిందని విమర్శించారు. ఏడు లక్షల కోట్ల అప్పులతో ఉన్న ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ తమకు అప్పగించిందని తెలిపారు. అయినా కూడా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే విషయంలో ఎక్కడా వెనుకాడబోమని పేర్కొన్నారు. రూ.22వేల కోట్లతో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేశామని గుర్తు చేశారు. ధాన్యం కొనుగోలుకు క్వింటాలుకు రూ. 500ల బోనస్ ఇచ్చామని పేర్కొన్నారు. గతేడాది రైతు భరోసా కూడా రైతుల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. ఈ ఏడాది జనవరి 26 నుంచి రూ.12 వేలు ఎకరాకు భరోసా పెంచి ఇస్తున్నామని గుర్తు చేశారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద భూమి లేని పేదలకు, కౌలు రైతులకు రూ.12 వేలు ఇస్తున్నామని వివరించారు. ఇలాంటి గొప్ప పథకాలను అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజల్లో మంచి ఆదరణ పెరుగుతోందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మంచి చేస్తున్నా బీజేపీ, బీఆర్ఎస్ భరించలేకపోతున్నాయని విమర్శించారు. రైతు భరోసా కార్యక్రమాలపై ఈనెల 26 నుంచి ప్రజలు, రైతులు, పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు

గాంధీ భవన్ లో ఘనంగా రైతు భరోసా సంబరాలు

జనవరి 26 నుంచి చేపడుతున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కార్యక్రమాలు అమలు చేస్తుండటం పట్ల టీపీసీసీ హర్షం వ్యక్తం చేసింది. ఆదివారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మెన్ మెట్టు సాయికుమార్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సంబరాలు చేశారు. రైతులకు కాంగ్రెస్ పార్టీ ఇస్తామన్న హామీని నెరవేర్చుతుందని హర్షం వ్యక్తం చేస్తూ బాణసంచా కాల్చి హర్షం ప్రకటించారు. కార్యకర్తలు, నాయకులు మిఠాయిలు పంచుకుని సంబరాలు చేశారు.

ఇంకెన్నాళ్లో డైవర్షన్ పాలిటిక్స్

- ప్రజల్ని మోసగించడంలో కాంగ్రెస్‌కు గురువు కేసీఆరే
- ఫాంహౌస్‌లో పడుకునే కేసీఆర్‌కు ప్రతిపక్ష పదవెందుకు? : కేంద్ర మంత్రి బండి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ఇంకెన్నాళ్లు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ ప్రశ్నించారు. ప్రజల్ని మోసగించడంలో కాంగ్రెస్‌కు గురువు కేసీఆరే అని విమర్శించారు. కేసీఆర్ మన్మోహన్ సింగ్ క్యాబినెట్‌లో మంత్రిగా పనిచేసినవ్ కదా ఆయన చనిపోతే కూడా వెళ్లకపోతివి..అసెంబ్లీలో సంతాప తీర్మానం పెడుతున్నం..రమ్మని పిలిచినా వెళ్లకపోతివి..ప్రజా సమస్యలపై ఒక్కసారైనా మాట్లాడకపోతివి..నీకు ప్రతిపక్ష నేత పదవి ఎందుకు అని కేసీఆర్‌ను ప్రశ్నించారు. చేతనైతే ఆ పదవిని హరీశ్‌రావు, గంగుల, తలసాని, జగదీష్ రెడ్డిలలో ఎవరికో ఒకరికి ఇవ్వాలని సూచించారు. ఆదివారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడారు. ఒక్కో రైతుకు ఏడాది బకాయితో కలిసి ఎకరాకు రూ.18 వేల బకాయి చెల్లిస్తారా?లేదా? 70 లక్షల మంది రైతులకు రూ.12, 600 కోట్లు జనవరి 26న చెల్లిస్తరా? లేదా? అని నిలదీశారు.

ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు పోరాడాలి

యూటీఎఫ్ స్వర్ణోత్సవ మహాసభలో ఏపీ పీడీఎఫ్ ఫ్లోర్ లీడర్ లక్ష్మణరావు పిలుపు

కాకినాడ : ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు భవిష్యత్తులో మరిన్ని పోరాటాలు చేయాలనీ, ప్రభుత్వ విద్యా రంగంలో సామాజిక న్యాయాన్ని కాపాడేందుకు కృషి చేయాలని పీడీఎఫ్ ఫ్లోర్ లీడర్, ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. యూటీఎఫ్ ఏర్పడి 50 ఏండ్లు పూర్తయిన నేపథ్యంలో స్వర్ణోత్సవ రాష్ట్ర మహాసభ కాకినాడలోని పీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆదివారం ప్రారంభమైంది. నాలుగు రోజులపాటు జరగనున్న ఈ మహాసభకు రాష్ట్రవ్యాప్తంగా 26 జిల్లాల నుంచి 20 వేల మంది తరలివచ్చారు. తొలుత యూటీఎఫ్ సీనియర్ నాయకులు కె.సత్తిరాజు జాతీయ పతాకాన్ని, ఎస్‌టీఎఫ్ఐ పతాకాన్ని ఏపీ పీడీఎఫ్ ఎంఎల్‌సి ఐ.వెంకటేశ్వరరావు, యూటీఎఫ్ పతాకాన్ని సీనియర్ నాయకులు జి.చిట్టిబాబు ఆవిష్కరించారు. అనంతరం యూటీఎఫ్ ఏపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ప్రారంభ సభలో కె.ఎస్.లక్ష్మణరావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వ విద్యా రంగాన్ని కాపాడుకోవడానికి యూటీఎఫ్ చేసిన పోరాటాలను ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రస్తుతం విద్యారంగంలో సగం కార్పొరేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్లిపోయిందన్నారు. ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు, విద్యారంగంలో సామాజిక న్యాయాన్ని కాపాడుకునేందుకు ఈ మహాసభలో దిశా నిర్దేశం చేసుకోవాలని సూచించారు. రాజ్యాంగ విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. దేశంలోని వేయి యూనివర్సిటీల్లో 500 యూనివర్సిటీలు ప్రయివేటు పరమయ్యాయని తెలిపారు. ప్రయివేటీకరణ, ఆర్థిక సంస్కరణలను కొనసాగించడానికి జాతీయ విద్యా విధానం(ఎన్ఈపీ)-2020ని కేంద్రం తీసుకొచ్చిందన్నారు. ఏపీ పీడీఎఫ్ ఎంఎల్‌సీలు, యూటీఎఫ్ దీన్ని వ్యతిరేకిస్తున్నాయని తెలిపారు. వైసీపీ హయాంలో పాఠశాల విద్య వ్యవస్థ నాశమైందన్నారు. టీడీపీ కూటమి ప్రభుత్వం ఉపాధ్యాయ సంఘాలతో చర్చించి విద్యారంగంలో సమగ్ర మార్పులు తీసుకొచ్చి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఏపీ పీడీఎఫ్ ఎంఎల్‌సీ ఐ.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్రం, రాష్ట్రంలో రాజ్యాంగబద్ధ పాలన సాగట్లేదని విమర్శించారు. ఉపాధ్యాయ సమస్యలపై యూటీఎఫ్ నిరంతరం పోరాడుతోందన్నారు. ఏపీ పీడీఎఫ్ ఎంఎల్‌సీ గోపిమూర్తి మాట్లాడుతూ హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్నామని తెలిపారు. పోరాటాల ద్వారా ఇప్పటికే పలు సమస్యలను పరిష్కరించుకోగలిగామని వివరించారు. ఆహ్వాన సంఘం చైర్మెన్, ఎన్టీఆర్ యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఐవి.రావు మాట్లాడుతూ సమసమాజ నిర్మాణానికి తరగతి గదిలోనే మేధో మదనం జరగాలన్నారు.

ఆ గురుతర బాధ్యత ఉపాధ్యాయులదేనని తెలిపారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలోపేతానికి యూటీఎఫ్ ఎప్పుడూ ముందుంటుందన్నారు. ఏపీ మాజీ ఎంఎల్‌సీ వి.బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ ఉపాధ్యాయ, విద్యారంగ వ్యతిరేక విధానాలపై ప్రభుత్వాన్ని నిలదీస్తోన్న, విద్యా రంగాన్ని కాపాడుతున్న ప్రజాస్వామ్యయుత సంఘం యూటీఎఫ్ అని కొనియాడారు. బదిలీల్లో కౌన్సిలింగ్ యూటీఎఫ్ వల్లే సాధ్యమైందని గుర్తు చేశారు. రాజోలు ఎంఎల్ఎ దేవ వరప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే చాలా బలమైన సంఘంగా యూటీఎఫ్ ఉందన్నారు. సర్ణోత్సవాలను జరుపుకుంటున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

ఎస్‌టీఎఫ్ఐ జాతీయ ప్రధాన కార్యదర్శి సిఎన్.భారతి మాట్లాడుతూ ఎన్ఈపీకి, సీపీఎస్‌కు వ్యతిరేకంగా ఉద్యమాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చావా రవి,ఎ వెంకట్ ఏపీటీఎఫ్ (1938) రాష్ట్ర అధ్యక్షులు జి.హృదయరాజు, ఏపీ యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పలు పుస్తకాల ఆవిష్కరణ

ఎంఎల్‌సీ కెఎస్.లక్ష్మణరావు రాసిన 'భారత రాజ్యాంగం సంక్షిప్తంగా' పుస్తకాన్ని ఏపీటీఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి సిఎన్.భారతి, రాజ్యాంగ పీఠికను ఎంఎల్‌సీ ఐ.వెంకటేశ్వరరావు, రాజ్యాంగం ముఖ్యాంశాల పుస్తకాన్ని తెలంగాణ యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి చావ రవి, 'ఫొటోల్లో అంబేద్కర్ జీవితం' పుస్తకాన్ని మాజీ ఎంఎల్‌సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం ఆవిష్కరించారు. యూటీఎఫ్ కార్యకర్తలు విప్లవ గీతాలను ఆలపించారు. చిన్నారుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఎంఎల్‌సీ ఐవి పాడిన విప్లవ గీతాలు ఉత్తేజ పరిచాయి.

ప్రజల కోసం పని చేస్తాం

- అదే మాకు తెలిసిన రాజకీయం : ప్రధాని మోడీకి కేజ్రీవాల్ కౌంటర్

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ప్రజల కోసం పని చేయడమే తమకు తెలిసిన రాజకీయమని ఆప్ జాతీయ కన్వీనర్, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ స్పష్టం చేశారు. ఈ మేరకు ఆదివారం ఆర్ఆర్‌టీఎస్ కారిడార్ ప్రారంభం సందర్భంగా ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యలకు కేజ్రీవాల్ కౌంటర్ ఇచ్చారు. ఢిల్లీలో తీవ్రమైన చలిలో అసెంబ్లీ ఎన్నికల ముందు రాజకీయం వేడెక్కింది. అధికార ఆప్, ప్రతిపక్ష బీజేపీల మధ్య మాటల యుద్ధం జరుగుతున్నది. ఆప్ సర్కార్‌పై ప్రధాని మోడీ విమర్శలు గుప్పించారు. అదే సమయంలో ఆప్ కూడా మోడీ వ్యాఖ్యలకు గట్టిగానే కౌంటర్ ఇచ్చింది. మోడీకి ఎప్పుడూ ఆప్ సర్కార్‌ను తిట్టడమే పని అని, ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాన్ని తిడుతున్నారంటే, ఢిల్లీ ప్రజలను తిట్టడమేనని కేజ్రీవాల్ స్పష్టం చేశారు. ఢిల్లీ ప్రజలు ఈ విషయాన్ని గమనించాలనీ, తామెప్పుడూ ఆర్ఆర్‌టీఎస్ కారిడార్‌ను వ్యతిరేకించలేదని తెలిపారు. ఢిల్లీ ప్రజల కోసం ఏ మంచి పనినైనా స్వాగతిస్తామనీ, ప్రధాని ప్రారంభించిన ఆర్ఆర్‌టీఎస్ కారిడార్ ప్రాజెక్టులో తమ సహకారం కూడా ఉందని తెలిపారు. అటు కేంద్రం, ఇటు తమ ప్రభుత్వం సహకారంతోనే ఆ ప్రాజెక్టును ప్రారంభించగలిగారని ఆయన స్పష్టం చేశారు. తాము ప్రజలకు కోసం పని చేస్తున్నామనేది ఆ ప్రాజెక్టే ఉదాహరణ అని అన్నారు. కానీ మీరు మా నాయకులను వేధింపులకు గురి చేస్తున్నా మీరు చేపట్టే ఏ ప్రాజెక్టుకూ అడ్డు చెప్పలేదని తెలిపారు. తాము సహకారం అందించకపోతే ఆర్ఆర్‌టీఎస్ కారిడార్‌ను ప్రారంభించేవారా? అని ప్రశ్నించారు. అది తమకు ఢిల్లీ ప్రజల పట్ల ఉన్న నిబద్ధత అని స్పష్టం చేశారు. తాము దేన్నీ సమస్యగా మార్చలేదనీ, ప్రజల కోసం పని చేయడమే తమకు తెలిసిన రాజకీయమని కేజ్రీవాల్ అన్నారు. కానీ మీరు మాత్రం మా ప్రభుత్వాన్ని తిట్టడమే పనిగా పెట్టుకున్నారని మోడీని విమర్శించారు. ప్రధాని చేసిన 38 నిమిషాల ప్రసంగంలో 29 నిమిషాలు ఢిల్లీ ప్రజలు ఎన్నుకున్న మా ప్రభుత్వాన్ని తిట్టారని అన్నారు. మోడీ వ్యాఖ్యలను చూసి తాను చింతిస్తున్నాననీ, ఈరోజు ప్రారంభించిన ప్రాజెక్టు 2020లో ఇచ్చిన హామీ అని, ఇచ్చిన హామీ మేరకు అమలు చేశారని గుర్తు చేశారు.

కేజ్రీవాల్ నివాసంపై ప్రధాని విమర్శలు

కేజ్రీవాల్ మాత్రం శీష్‌మహల్‌ను నిర్మించుకున్నారనీ, అయితే ఢిల్లీ ప్రజలకు ఇండ్లు నిర్మించేందుకే తమ తొలి ప్రాధాన్యమని ప్రధాని మోడీ అన్నారు. ప్రజల సంక్షేమం కంటే ఆయనకు విలాసాలే కావాల్సి వచ్చిందంటూ విమర్శలు గుప్పించారు. యూపీలోని సాహిబాబాద్, ఢిల్లీలోని న్యూ అశోక్ నగర్ మధ్య నమో భారత్ ఆర్ఆర్‌టీఎస్ కారిడార్‌లో 13 కిలో మీటర్ల అదనపు సెక్షన్‌ను ఆదివారం ప్రధాని ప్రారంభించారు. ఈ సందర్భంగా మోడీ మాట్లాడుతూ.. "ఆప్ ప్రభుత్వం పదేండ్లను వథా చేసింది. భారత ఆకాంక్షలు నెరవేరాలంటే ఢిల్లీ అభివృద్ధి అవసరం. దేశం బీజేపీపై నమ్మకాన్ని చూపుతున్నది. ఈశాన్యంలో, ఒడిశాలో కమలం వికసించింది. హర్యానాలో మూడోసారి బీజేపీ గెలుపొందింది. మహారాష్ట్రలో ఘనవిజయం సాధించింది. ఢిల్లీ ఎన్నికల్లో కూడా కమలం వికసిస్తుంది. అందుకే ఢిల్లీ ఉజ్వల భవిష్యత్తు చేసే బీజేపీకి అవకాశం ఇవ్వాలి" అని కోరారు.

ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన లారీ

- భార్యాభర్తలు, కుమార్తె మృతి
- కుమారుడికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-మేడ్చల్

చిన్ననాటి స్నేహితుడి ఇంటికి వెళ్తుండగా లారీ ఢీకొని భార్య, భర్త, కుమార్తె మృతిచెందారు. ఈ ఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం జరిగింది. సీఐ అద్దాని సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కాకినాడ జిల్లాకు చెందిన భార్యాభర్తలు సాగి బుల్లబ్బాయి, లావణ్య, వారి కుమార్తె హర్షితా దేవి, కుమారుడు సిద్దేశ్వర్ నగరంలోని ఉప్పల్ సౌత్ స్వరూప్ నగర్‌లో నివాసం ఉంటున్నారు. బుల్లబ్బాయి ఉదయం తన ద్విచక్ర వాహనంపై టిఫిన్స్ అమ్ముతూ జీవనం కొనసాగిస్తున్నాడు. అతని చిన్ననాటి స్నేహితుడైన ఓ వ్యక్తి మేడ్చల్ మండలంలోని ఎల్లంపేట గ్రామంలో నివాసం ఉంటున్నారు. ఇటీవల స్నేహితుడి భార్య చెయ్యి విరగడంతో వారిని పరామర్శించేందుకు ఉప్పల్ నుంచి ఎల్లంపేటకు ద్విచక్ర వాహనంపై భార్యాభర్తలు, ఇద్దరు పిల్లలతో బయలుదేరారు. మేడ్చల్ చెక్‌పోస్ట్ పారిశ్రామికవాడ వద్దకు రాగానే సాయంత్రం 4గంటల సమయంలో ద్విచక్ర వాహనాన్ని వెనుక నుంచి లారీ బలంగా ఢీకొట్టి వారిపై నుంచి వెళ్లింది. దాంతో బుల్లబ్బాయి(37), లావణ్య(32), హర్షిత దేవి(8) ఘటన స్థలంలోనే మృతిచెందారు. కుమారుడు సాగి సిద్దేశ్వర్(6)కు తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు, సీఐ అద్దాని సత్యనారాయణ అంబులెన్స్‌లో మేడ్చల్ పట్టణంలోని సంప్రద ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం బాలునికి చికిత్స కొనసాగుతోంది. మృతదేహాలను ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ తెలిపారు.

గడ్డ కట్టించే చలి-మంచును లెక్క చేయక....

- దక్షిణ కొరియా అధ్యక్షుడిని పదవీచ్యుతుడిని చేయాలని డిమాండ్

సియోల్ : దేశంలో మార్షల్ లా విధించడంపై అభిశంసనకు గురైన దక్షిణకొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యోల్‌ను పదవీచ్యుతుడిని చేసి, అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ వందలాదిమంది ఆందోళనకారులు యోల్ నివాసానికి సమీపంలో ప్రదర్శన నిర్వహించారు. గట్ట కట్టించే చలిగాలులు, మంచును కూడా లెక్కచేయకుండా వారు రాత్రంతా ర్యాలీలో పాల్గొన్నారు. యూన్‌ను నిర్బంధంలోకి తీసుకునే వారంటును అమలు చేసేందుకు అవినీతి నిరోధక శాఖ అధికారులుల, పోలీసులు ప్రయత్నించారు కాన అధ్యక్ష భవన భద్రతా సిబ్బంది తీవ్రంగా అడ్డుకోవడంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఐదు గంటలకు పైగా ఈ ఉద్రిక్త పరిస్థితులు సాగాయి. వారం రోజుల పాటు అమల్లో వుంటే వారంటు ఉత్వర్వులు సోమవారం వరకే చెల్లుబాటు అవుతాయి.

ORIX

ఓరిక్స్ లీజింగ్ & ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్

(గతంలో ఓఏఐఎస్ ఆటో ఫైనాన్స్ లిమిటెడ్‌గా తెలిసినది) (ఓరిక్స్ ఆటో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సర్వీసెస్ లిమిటెడ్ యొక్క సబ్సిడరీ)
రిజిస్టర్డు ఆఫీసు: ఫ్లాట్ నెం.94, మారోల్ కో-ఆపరేటివ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్, ఆంధేరి-కుర్లా రోడ్, ఆంధేరి (ఇ), ముంబయి-400059.
Tel.: + 91 22 2859 5093 / 6707 0100 | Fax: +91 22 2852 8549
Email: info@orixindia.com | www.orixindia.com | CIN: U74900MH2006PLC163937

అనుబంధం-4-ఎ (రూల్ 8(6)లోని ప్రొవిజో చూడండి)
స్థిరాస్తుల విక్రయం కోసం సేల్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) ప్రకారం స్థిరాస్తుల యొక్క విక్రయానికి సంబంధించి ఐహెరంగ వేలం నిర్వహించే ప్రకటన

ఇందుమూలంగా సమస్త ప్రజానీకానికి మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు)లకు మరియు హామీదారుడు(లు)కు తెలియజేయునది ఏమనగా దిగువ పేర్కొన్న అనగా సెక్యూర్డ్ క్రెడిటార్ వద్ద తాకట్టుపెట్టిన/ ఛార్జ్‌చేయబడిన స్థిరాస్తిని సెక్యూర్డ్ క్రెడిటార్ అనగా ఓరిక్స్ లీజింగ్ అండ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి భౌతికంగా తమ స్వాధీనం చేసుకున్నారు. సదరు ఆస్తిని దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతల వద్ద నుంచి బకాయిని తిరిగి రాబట్టుకునే క్రమంలో ఓరిక్స్ లీజింగ్ అండ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్ వారు "ఎక్కడ ఎలా ఉందో అలాగే" "ఏది ఏలా ఉందో అలాగే" మరియు "ఏదైమేతే అది అలాగే " ప్రాతిపదికన **27-01-2025 తేదీన** వేలం నిర్వహించి విక్రయించనున్నారు. రిజర్వ్ ధర మరియు ధరావత్తు (ఇఎండి) దిగువ చూపబడినవి.

రుణగ్రహీతలు మరియు సహ రుణగ్రహీత(లు) పేరు	ఆస్తి వివరాలు:	రిజర్వ్ ధర (రూ.ల్లో)
బకాయి ఉన్న మొత్తం		ఇఎండి
డిమాండ్ నోటీసు తేది		బిడ్ పెంపు మొత్తం
• ఆరిఫ్ మొహియుద్దీన్ • రుక్సానా బేగం • అస్గారి మొహియుద్దీన్ • మెసర్స్ ఆర్బిట్ టెక్స్‌టైల్స్ అండ్ హ్యాండీక్రాఫ్ట్స్	**ఆస్తి నెం.1:** ఆస్తికి సంబంధించి ఫ్లాట్ నెం.103, మొదటి అంతస్తు, విస్తీర్ణం 1234చ.అ. అవిభాజ్యమైన స్థలం యొక్క విస్తీర్ణంలో వాటా 66.8చ.గ. స్పేస్ నెం.7, "జమునా ప్లాజా" భవనం, మున్సిపల్ ప్రెమిసెస్ నెం.3-6-431, హిమాయత్ నగర్, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం-500029 మరియు **హద్దులు: తూర్పు:** ఫ్లాట్ నెం.104, **పడమర:** ఫ్లాట్ నెం.102, **ఉత్తరం:** ఓపెన్ టు స్కై, **దక్షిణం:** దారి. **ఆస్తి నెం.2:** ఆస్తికి సంబంధించి ఫ్లాట్ నెం.204, రెండో అంతస్తు, విస్తీర్ణం 684చ.అ. అవిభాజ్యమైన స్థలం యొక్క విస్తీర్ణంలో వాటా 33.4చ.గ. స్పేస్ నెం.9, "జమునా ప్లాజా" భవనం, మున్సిపల్ ప్రెమిసెస్ నెం.3-6-431, హిమాయత్ నగర్, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం-500029 మరియు **హద్దులు: తూర్పు:** దారి, **పడమర:** ఫ్లాట్ నెం.203, **ఉత్తరం:** ఓపెన్ టు స్కై, **దక్షిణం:** దారి.	రూ.94,00,000/- (రూపాయలు తొంభై నాలుగు లక్షలు మాత్రమే)
రూ.90,34,086.98/-/- తేది:16-12-2024 నాటికి		ధరావత్తు డిపాజిట్ 10శాతం రూ.9,40,000/- (రూపాయలు తొమ్మిది లక్షల నలభై వేలు మాత్రమే)
డిమాండ్ నోటీసు తేది: 22-06-2023		బిడ్ పెంపు మొత్తం రూ.50,000/- (రూపాయలు యాభై వేలు మాత్రమే)

విక్రయానికి సంబంధించిన షరతులు, నిబంధనల కోసం దయచేసి ఓరి